వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 15 మార్చి 2025

మంత్రిని కలిసిన ఏపిపిఈటి సాప్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కిరణ్

చిన్నమండెం, మార్చి 14 ప్రభాతవార్త : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని శుక్రవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని మంత్రి నివాసం నందు ఏ పి పిఈటి మరియు సాప్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కిరణ్ మాట్లాడుతూ స్పోర్ట్స్‌కోట 2 నుండి 3 పెంచడం, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం రవాణా కోసం, స్పోర్ట్స్ డ్రస్ కోసం ముందస్తు నిధులు కేటాయించడంతో మంత్రివర్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చౌడేశ్వరి దేవి విగ్రహావిష్కరణలో మంత్రి

రాయచోటి, మార్చి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని సిద్యాల గ్రామం, తొగటపల్లెలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి గుడిలో శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చౌడేశ్వరి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు తోకటపల్లి గ్రామ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేట రైల్వేకేంద్రంలో .. అభివృద్ధి తిరోగమనం..!

- అన్నమయ్య జిల్లాలో ఏ మాత్రం ముందుకు జరగని అభివృద్ధి..
- రైల్వేకోడూరు, రాజంపేటల్లో రైళ్లకు స్టాపింగ్ వసతి ఎప్పుడు..!?
- ఎట్టకేలకు బిజెపి పుణ్యమా అని జయంతి ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ వసతి
- ఇంకా స్టాపింగ్ పునరుద్ధరించని చెన్నై-ముంబాయి సూపర్‌ఫాస్ట్, హరిప్రియ రైళ్లు

చారిత్రాత్మక విశేషాల సమాహారంతో నిండిన పార్లమెంటు కేంద్రం రాజంపేట,. తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య ,. మహాశివునికి తన కళ్లనే సమర్పించిన భక్తకన్నప్ప జన్మస్థలం మొదలు., పరశురాముని మాతృహత్యాపాతకాన్ని రూపుమాపిన అత్తిరాల శైవక్షేత్రం, పండ్లతోటలకు ప్రసిద్ధి లాంటి ఎన్నింటికో రైల్వేకేంద్రం.. ఈ రైల్వేకేంద్రంలో ఆశ్చర్యమేమంటే అభివృద్ధి జరగకపోగా.. తిరోగమనం చెందుతూ పోతుంది.. కొత్త రైళ్లకు దిక్కులేకపోయినా.. ఈ మార్గంలో వెళ్లే రైళ్లకైనా స్టాపింగ్ వసతి కల్పించమంటే స్టాపింగ్ ఉన్న రైళ్లకు స్టాపింగ్ వసతిని తీసేస్తూ పోతుండడం అత్యంత బాధాకరం.

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలోని పార్లమెంటు కేంద్రమైన రాజంపేట రైల్వే కే ంద్రం అత్యంత దయనీయస్థితిలో ఉంది. పార్లమెంటు సభ్యులున్నా లేనట్టే అన్నట్లుగా పరిస్థితులున్నాయి. రేణిగుంట-గుంతకల్ రైలు మార్గంలో ఎలాంటి అభివృద్ధి ముందుకు జరగలేదు. సరికదా అభివృ ద్ధి మాట దేవుడెరుగు రైల్వేపరంగా ఉన్న సౌకర్యాలు పోయి తిరోగమ నం దిశగా పయనించడం అత్యంత దురదృష్టకరం. రాజంపేట పార్ల మెంటు కేంద్రంలోని రాజంపేట, రైల్వేకోడూరు రైల్వే స్టేషన్‌ల మీదు గా వెళ్లే రైళ్లన్నింటికీ స్టాపింగ్ వసతి ఎప్పుడా అని ఇక్కడి ప్రయా ణీకులు ఎదురు చూపులు చూస్తున్నారు. కొత్త రైళ్లను ఈ మార్గంలో ప్రవేశపెట్టమని దశాబ్దాలుగా చేస్తున్న విజ్ఞప్తులు పట్టించుకునేవారే కర వయ్యారు. కనీసం ఈ మార్గంలో వెళ్లే రైళ్లన్నింటికి రైల్వేకోడూరు, రాజంపేట రైల్వే కేంద్రాలలో స్టాపింగ్ వసతి కల్పించినా కొంతలో కొంత ఊరటగా ఉంటుంది. తిరుపతి-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ (సం పర్క్ క్రాంతి) రైలుకు ఇటీవల స్టాపింగ్ వసతి కల్పించినట్టు రైల్వే బోర్డు ప్రకటించినా ఇంకా అమలులోకి రాలేదు. ఈ మార్గంలో వెళ్లే షిర్టీ ఎక్స్‌ప్రెస్ (మన్మాడీ), కాచిగూడ - మంగళూరు, వాస్కోడిగామా -తిరుపతి, కొల్హాపూరు, తిరుపతి హరిప్రియ, రేణిగుంట - ఔరంగాబాద్, చెన్నై-ముంబాయి సూపర్‌ఫాస్ట్, నాగర్‌కోయిల్ - ముంబాయి, ఎగ్‌మోర్-ముంబాయి తదితర ఎక్స్‌ప్రెప్ రైళ్లు ఈ మార్గంలో వెళుతున్నా వీటికి స్టాపింగ్ వసతి లేదు. ఈ రైళ్లకు స్టాపింగ్ వసతి కల్పించమని కోరుతూ ఎంపీలకు ఈ రైళ్లు నిలవడం వల్ల ఇక్కడ ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రాజంపేట ప్రయాణీకుల మొదలు వివిధ వర్గాల ప్రజలు లెక్కకు మించినన్ని మార్లు విజ్ఞప్తులు చేసినా ఎలాంటి ఫలితం లేదు. గతంలో కూడా మంత్రుల దృష్టికి ఈ విషయం తీసుకొచ్చినా ఉపయోగం లేకుండా పోతుంది. ఈ మార్గంలో ఉన్నవే తక్కువ రైళ్లని అందులో కొన్ని రైళ్లకు స్టాపింగ్ వసతి కల్పించకపోవడం దురదృష్టకరం. ఈ విషయం తెలిసి ఇక్కడి ప్రజాప్రతినిధులు దశాబ్దాలుగా మిన్నకుండడం విచారకరం. ఇందువల్ల ఇతర రైల్వే కేంద్రాల నుండి టికెట్లు రిజర్వు చేసుకొని అక్కడికి వెళ్ళి ఈ రైళ్లు ఏక్కే పరిస్థితిని రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంత ప్రయా ణీకులు ఎదుర్కొంటున్నారు. పార్లమెంటు కేంద్రంతో పాటు డివిజన్ మున్సిపల్ కేంద్రమైన రాజంపేటలో ఈ రైళ్లకు స్టాపింగ్ వసతి కల్పిం చే విషయంలో తక్షణం ఎంపీల మొదలు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది. ఇకపోతే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌కు రాజం పేటలో ఉన్న స్టాపింగ్ వసతిని తొలగించారు. అయితే బిజెపి స్థానిక నేతలు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ని కలిసి రైళ్ల స్టాపింగ్ కోసం చేసిన విజ్ఞప్తి పుణ్యమా అని గత కొద్దిరోజుల ముందే తిరిగి జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ వసతి ఏర్పడడం సంతోషకరం. ఇందుకు పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. గత రెండు సంవత్సరాలుగా రైల్వేశాఖ కరోనా కారణంగా రాజంపేట రైల్వేస్టేషన్‌లో నిలిపివేసిన పలు ట్రైన్‌ల జాబితాలో ఈ జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌తో పాటు చెన్నై-ముం బాయి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, హరిప్రియ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లున్నా యి. అయితే జయంతి ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరించినా, చెన్నై-ముం బాయి ఎక్స్‌ప్రెస్, హరిప్రియ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లకు రాజంపేట రైల్వేస్టేషన్‌లో ఇప్పటివరకు స్టాపింగ్ వసతి పునరుద్ధరించలేదు. కరో నా తగ్గుముఖం పట్టిన తరువాత జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ స్థానిక ప్రయాణీకుల ఒత్తిడితో స్థానిక బిజెపి నేతల కృషి కారణంగా ఈ ట్రైన్‌కు రాజంపేట రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ వసతి ఏర్పడింది. 4,5 దశాబ్దాల సుదీర్ఘ చరిత్రగల జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌ను దేశ ఆర్థిక రాజధాని ముంబాయి నుండి దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే రైళ్లల్లో తొలి తరపు రైలు. మన రాష్ట్రంతో పాటు కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సహా 6 రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ రైల్వే ముంబాయి-కొచ్చిన్-ముంబాయిల మధ్య జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ రైలును 1976 జనవరి 26న గణతంత్ర దినోత్సవం రోజు ప్రారంభించారు. అనంతరం ఈ రైలును ప్రయాణీకుల డిమాండ్ మేరకు కన్యాకుమారి వరకు పొడిగించారు. కోవిడ్ లాక్‌డౌన్‌తో రద్దు అయ్యేవరకు విశేష సేవలు అందించిన ఈ రైలు దాదాపు రెండు సంవత్సరాలకు ముంబాయికి బదులుగా పూణే-కన్యాకుమారిల మధ్య తిరుగుతుంది. ఎట్టకేలకు ఈ ట్రైన్‌కైనా స్టాపింగ్ వసతి పునరుద్ధరించబడడం గుడ్డిలో మెల్ల మేలన్న సామెత చందంగా రాజంపేట ప్రాంత రైల్వే ప్రయాణీకులు భావిస్తున్నారు. రేణిగుంట-గుంతకల్ మార్గంలో తగినన్ని రైళ్లు లేని కారణంగా ప్రయాణీకులు ఎక్కువగా బస్సులను ఆశ్రయించాల్సి వస్తుందని, రైలు సర్వీసులు పెంచితే ఈ ప్రాంత ప్రయాణీకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడమే గాక రైలు ప్రయాణాలు చేసుందుకు ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు మెరుగవుతాయంటున్నారు. ఈ ప్రాంతంలో రైల్వేశాఖ అభివృద్ధికి జరుగుతున్న కృషి నామమాత్రంగా ఉంటూ రావడం ఇక్కడి ప్రయాణీకులు దురదృష్టకరం. ప్రస్తుతం రాజంపేట రైల్వేకేంద్రంలో గుంటూరు -తిరుపతి, కడప- విశాఖపట్నం, తిరుపతి- హైదరాబాద్ తిరుమల ఎక్స్‌ప్రెస్, చిత్తూరు - హైదరాబాద్ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, హుబ్లీ-తిరుపతి ఇంటర్‌సిటీ ట్రైన్, కాచిగూడ - చంగల్పట్టు, చెన్నై -పూణే చత్రపతి శివాజీ ఎక్స్‌ప్రెస్, పూణే-చెన్నూ జయంత్రి ఎక్స్‌ప్రెస్‌లు మాత్రమే నిలుస్తున్నాయి. ప్రస్తుతం రేణిగుంట-గుంతకల్ రైలుమార్గంలో ఉన్న రాజంపేట రైల్వేస్టేషన్ మీదుగా ప్రయాణిస్తున్న రైళ్ల సంఖ్య సర్కార్ ఇతరప్రాంతాలతో పోలిస్తే 40 శాతం కూడ ఉండదు. ఇందుకు కారణం దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు రైల్వే సమస్యల పరిష్కారంలో చూపిన నిర్లక్ష్యవైఖరే కారణయి. ఇప్పుడైనా ప్రస్తుతమున్న పార్లమెంటు సభ్యులు గత చరిత్రను పునరావృత్తం చేయకుండా రైల్వేపరంగా సమస్యలు పరిష్కారానికి చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రానున్న రోజుల్లోనైనా రైల్వే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు రాజంపేట రైల్వే కేంద్రం మీదుగా వెళుతున్న అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రాజంపేట రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ వసతి కల్పించాల్సి ఉంది. రాయలసీమకు చెందిన పార్లమెంటు సభ్యుల

ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి

రామాపురం, మార్చి 14 ప్రభాతవార్త.

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం రామాపురం మండలం, నీలకంఠరావుపేట గ్రామంలో జరిగిన దర్బార్ షావలి, మస్తాన్ వలిల ఊరుసు ఉత్సవాల సందర్భంగా మంత్రివర్యులు దర్గా నందు చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తొలుత దర్గా నందు ప్రార్థనలు నిర్వహించి అనంతరం శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు దర్గా మాతాజీ మహా సమాధి మందిరాన్ని సందర్శించారు. అనంతరం గోశాలను పరిశీలించారు.

ఘోర రోడ్డు ప్రమాదం... ఇద్దరు డ్రైవర్లు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు.. లారీల్లో ఇరుక్కుపోయిన మృతదేహాలు

జెసిబి లతో వెలికి తీసిన పోలీసులు... సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ, సీఐ

మదనపల్లెక్రైమ్, / కురబలకోట మార్చి 14 ప్రభాతవార్త.

కురబలకోట మండలంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి చెందగా, ఓ లారీ యజమాని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన కురబలకోట మండలం తానా మిట్ట వద్ద చోటుచేసుకుంది. ప్రమాద స్థలిలో డ్రైవర్లు ఇద్దరు వాహనాల్లో ఇరుక్కుపోవడంతో అతి కష్టం మీద వెలికి తీశారు. డి.ఎస్.పి కొండయ్య నాయుడు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి జెసిబీల సాయంతో మృతదేహాలను వెలికి తీయించారు. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. రాయచోటి పట్టణం, పెట్రోల్ బంకు వీధిలో ఉన్న అమీర్ భాష కుమారుడు సయ్యద్ హుస్సేన్ (27) గాలీవీడు కు చెందిన నాగేశ్వర్ రావు(43) లారీకి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. డ్రైవర్, ఓనర్ ఇద్దరూ కలిసి గ్రానైట్ లోడ్ తో బెంగళూరు నుంచి రాజమండ్రి కి బయలుదేరారు. కర్ణాటక రాష్ట్రం హాసన్ హళ్లి పంచాయతీ అలెహళ్లికి చెందిన భాస్కర్ (35) లారీ డ్రైవర్ గా పనిచేస్తూ సోలార్ విడి పరికరాలను ఆర్డర్ ఇచ్చిన చోట అన్లోడ్ చేసుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎన్ పికుంటలో కొన్ని సామాన్లు అన్లోడ్ చేసి, అటు నుంచి కడపకు వెళ్లి అక్కడ కొన్ని సామాన్లు అన్లోడ్ చేసి బెంగళూరుకు ప్రయాణమయ్యాడు. ఈ రెండు లారీలు మార్గమధ్యంలోని కురబలకోట మండలం, ముదివేడు క్రాస్ సమీపంలోని తానామిట్ట వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్లు సయ్యద్ హుస్సేన్, భాస్కర్ ఇద్దరూ వారి వారి లారీల క్యాబిన్లో ఇరుక్కుపోయి దుర్మరణం చెందారు. లారీ ఓనర్ నాగేశ్వరరావు సైతం తీవ్రంగా గాయపడి లారీలోనే ఇరుక్కుపోవడంతో జె సి బి సాయం తో బాధితున్ని వెలికి తీసి 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రెఫర్ చేశారు. లారీ డ్రైవర్ల మృతదేహాలను మదనపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ నిద్ర మత్తు కారణంగానే రెండు వాహనాలు ఢీకొన్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు చేసి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పీ వివరించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని స్థంబించిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

జ్యోతి క్షేత్ర సమస్యను రాజకీయం చేయడం తగదు

: ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేసిన యువనేత రితీష్ రెడ్డి

కాశినాయన, మార్చి 14 ప్రభాతవార్త

జ్యోతి క్షేత శాశ్వత పరిష్కారానికి కృషి చేద్దాం, రాజకీయాలు చేయొద్దనీ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి, నియోజవర్గం ఇంచార్జ్ రితెష్ రెడ్డి లు పేర్కొన్నారు. నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమాన్ని మరో మారు సందర్శించిన రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డ్ చైర్మన్ కెకె చౌదరి, నియోజకవర్గం ఇంచార్జ్ రితిష్ రెడ్డిలు అధికారులు కూల్చివేసిన భవనాలను పునః ప్రారంభించేందుకు పనులు మొదలుపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తొందరపాటు చర్యలకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.కొంతమంది వైసిపి నాయకులు పూర్తి విషయాలు తెలుసుకోకుండా నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతున్నారన్నారు. దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి హయాం టిడిపి ప్రభుత్వంలోనే ఈ ఆశ్రమానికి విద్యుత్ మరియు రహదారి ఏర్పాటు చేసి అన్ని విధాలుగా సహాయం చేశామని, జిల్లా వాసి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ఉన్న సమయంలో కేంద్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పుడు ఈ ఆశ్రమానికి మీరు ఏమి చేశారనీ ప్రశ్నించారు. అప్పుడే మీరు అనుమతులు తెప్పించి ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది ఉండేది కాదన్నారు. ఈ మండల వాసిని అని చెప్పుకునే ఒక నాయకుడు ఈ కాశినాయన క్షేత్రానికి ఏమి చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆశ్రమ విషయంలో అవాక్కులు, చవాకులు మాట్లాడకుండా ఆశ్రమ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు చెక్కును విరాళంగా అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు

ఒంటిమిట్ట మార్చి 14 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి గ్రామాలను అభివృద్ధి దిశగా పరుగులు తీస్తామని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని పెన్న పేరూరు సమీపంలో ఉన్న నరసింహ స్వామి ఆలయ ఉత్సవాలకు విచ్చేశారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు మండల టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వి రమణ లు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు సందర్భముగా ఆయన మాట్లాడుతూ పెన్న పేరు ప్రాంత వాసులకు మౌలిక వసతులను కల్పిస్తామన్నారు ఆలయ అభివృద్ధికి సహకరిస్తామన్నారు ఈ ప్రాంతంలో ఇంత మంచి ఆలయం ఉండడం సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండ రాముని పౌర్ణమి కళ్యాణం

ఒంటిమిట్ట మార్చి 14 ప్రభాతవార్త

స్థానిక కోదండ రామాలయంలో సీతారాముల పౌర్ణమి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆలయంలో సీతారామ కళ్యాణాన్ని కనుల పండగ నిర్వహించారు వేకువ జామునే మూలవిరాట్లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వీర రాఘవాచార్యులు మనోజ్ కుమార్లు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు వేద మంత్రోచ్చారణలతో ఆలయ అర్చకులు కళ్యాణ తంతును ప్రారంభించారు 10 గంటలకు ఉత్సవమూర్తులపై జిలకర బెల్లం అమర్చారు అనంతరం మాంగళ్య ధారణ కార్యక్రమం నిర్వహించారు స్వామివారి కల్యాణోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించారు ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు ఏర్పాటులను చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

నరసింహాస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం కదిరిపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, ఆలయ ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు జరిగాయి. కదిరి పౌర్ణమి వేడుకలతో పాటు శ్రీ లక్ష్మి అమ్మవారి జయంతి సందర్భంగా శ్రీఅభయ లక్ష్మీనరసింహాస్వామి వారికి, అమ్మవారికి విశేషంగా పంచలోహ కవచంతో అలంకారం చేశారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గోవిందనామస్మరణాలతో ఆలయం దద్దరిల్లింది. ప్రతి ఏటా పౌర్ణమి సందర్భంగా శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో వైభవంగా పూజలు జరుగుతాయి. మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు నియోజకవర్గాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు.

చింతకుంటమ్మ తిరునాలకు విరాళం

సుండుపల్లె, మార్చి14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్నగొల్ల పల్లె గ్రామపంచాయతీ పూజారి వాండ్లపల్లిలో వెలసిన చింతకుంటమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవానికి రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ యువ నాయకుడు గాలివీటి విజయసాగర్ రెడ్డి(బాబు రెడ్డీ) రూ.19500/ మరియు సర్పంచ్ రామా జయచంద్ర రూ.2516/ నగదును గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కలిసిమెలిసి సమస్యలు లేని విధంగా తిరుణాల మహోత్సవాన్ని జరుపుకోవాలని గ్రామ ప్రజలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగరాజ, శ్రీకాంత్, ఆరం రెడ్డి, వీర నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సతీశ్ రెడ్డి

రామసముద్రం మార్చి 14 ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని కేసీ పల్లికి చెందిన సీఆర్ సతీశ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నుంచి ఉత్తర్వులు అందాయి. ఈయన నియామకం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నమయ్య జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ గాజుల భాస్కర్ అభినందనలు తెలిపారు.ఈసందర్భంగా సతీశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మల్లెల పవనకుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

టూవీలర్ ఎలక్ట్రీషన్‌కు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు మార్చి 14 ప్రభాతవార్త

టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ టు వీలర్ ఎలక్ట్రిషన్ అయిన యస్.మహమ్మద్ కు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. కిడ్నీలో రాళ్ళ సమస్యతో బాధపడుతూ ఉంటే వైద్య ఖర్చులకోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వైద్యం చేయించుకోవాలని చెప్పారు. టూ వీలర్స్ అసోసియేషన్ తరపున అసోసియేషన్‌లో ఉన్న ఏ సభ్యుడికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని ప్రెసిడెంట్ అయూబ్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ గాలి శివలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రమణ, ట్రెజరర్ కె.రామచంద్ర, మెకానిక్స్ జె కె సూరి, చిలమకూరు బాబు లు మహమ్మద్ ను కలసి పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఘనంగా శ్రీ లక్ష్మి జయంతి పూజలు

వేంపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :

లక్ష్మీ జయంతిని పురస్కరించుకుని వేంపల్లెలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ లక్ష్మిదేవికి శుక్రవారం లక్ష్మీ జయంతి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో ఉదయం పంచామృతాభిషేకం, శ్రీ సూక్త పారాయణ, అష్టదల పాద పద్మారాధనార్చన, నిదేదాన అనంతరం తామరమాలలతో అలంకరించి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. పౌర్ణమి సందర్భంగా వేద మంత్రోచ్చరణతో శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం నిర్వహించారు. ఇందులో భాగంగా వేంపల్లె మేజర్ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్లు ఆలయంలోని లక్ష్మిదేవి అమ్మవారికి కర్ణాటక నుంచి తెప్పించిన రూ.16వేలు విలువ గల తామరమాలతో, రూ.11వేలు విలువ చేసే పట్టుచీరతో అలంకరించారని తెలిపారు. ఆయనకు ఆలయ అర్చకులు అర్చన, ప్రత్యేక దర్శనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేరు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైన్ కిందపడివృద్ధుడు మృతి

ముద్దనూరు, మార్చి 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కమ్మవారిపల్లె సమీపంలో కొరపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు శివారెడ్డి చెన్నై మెయిల్ రైలు కిందపడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం నాడు చేసుకుంది. రైల్వే ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి వివరాల మేరకు మృతుడు మండలంలోని కొర్రపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి, ప్రస్తుతం ప్రొద్దుటూరులో నివాసం ఉంటున్నట్లుగా గుర్తించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

ఘనంగా బంజారా హోళీ..

కడప కార్పొరేషన్ మార్చి 14 ప్రభాతవార్త:

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ఐ. శివా నాయక్ ఆధ్వర్యంలో కడప నగరం శిల్పారామం దగ్గర గల గిరిజన భవన్ లో జిల్లా బంజారాలంతా కలిసి ఘనంగా హోలీ పండుగ నిర్వహించారు. ముఖ్య అతిథి కడప మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ బంజారాలు ప్రతి సంవత్సరం ఐక్యమత్యాంగా కలిసి ప్రతి బంజారా కుటుంబం ఇక్కడ పాల్గొని సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవడం గొప్ప అవకాశమని కొనియాడారు. బంజారాల ఐక్యత హిందూ సమాజానికి చాటి చెప్పే విదంగా విందని చెప్పారు. రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు మారుంత ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుగాలి వెంకటరమణ నాయక్, జిల్లా అధ్యక్షులు జగన్ రాతోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడే రామమూర్తినాయక్, కార్యదర్శులు వెంకటస్వామి నాయక్, అర్జున్ నాయక్, వేణుగోపాల్‌నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘాల నాయకులు, మహిళా నాయకులు సావిత్రి భాయ్, సరోజ భాయ్ పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు ఇచ్చిన హామీల అమలు ఎన్నడో

వేంపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :

రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని, ఆడ బిడ్డ నిది హామీని ఎప్పటి నుండి అమలు చేస్తారని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ముఖ్య మంత్రిని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు అని తెలిపారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఆడ బిడ్డ నిది క్రింద 19 నుంచి 59 సంవత్సరాల మధ్య వున్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని సూపర్ సిక్స్ హామీల లో పేర్కొన్నారని తెలిపారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అయినా ఇంతవరకు పై రెండు హామీలు అమలు కాలేదని తులసిరెడ్డి తెలిపారు. ఇది మహిళలను నమ్మించి మోసగించడం అవుతుందన్నారు. ఇప్పటికైనా పై రెండు హామీలను ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

జనసేన జండ్ర ఆవిష్కరణ మహోత్సవం

సుండుపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:

జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకుడు రామ శ్రీనివాస్ మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి సర్కిల్ నందు ప్రజలందరి సమక్షంలో జనసేన జండాను ఆవిష్కరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తదనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య నీటి సంగం అధ్యక్షులు ఆనంద్ రెడ్డి జనసేన నాయకులు జగిలి ఓబులేసు షేక్ సలీమ్ విజయభాస్కర్ మంగిరి రమణయ్య గాలి వెంకటరమణ శ్రీనివాసులు కృష్ణయ్య జనసైనికులు అభిమానులు స్థానికులు వివిధ గ్రామాల వారు మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నేటి నుండి ఒంటి పూట పాఠశాలల నిర్వహణ

తంబళ్లపల్లె మార్చి 14 ప్రభాతవార్త ః

మండలంలో శుక్రవారం నుండి వేసవి దృశ్య ఒంటి పూట పాఠశాలలు నిర్వహణ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. ప్రభుత్వ పాటశాలలు ఒంటి పూట నిర్వహణలో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని, మధ్యాహ్న భోజనంలో కచ్చితంగా మజ్జిగ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కచ్చితంగా ఉండేటట్లు సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. పాఠశాలలు ఉదయం 7:45 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పదవ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, వైద్య సౌకర్యం ఏర్పాటుపై సంబంధిత ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించినట్లు చెప్పారు.

స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

బద్వేల్ అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందనీ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం (స్పెషల్ డ్రైవ్ శానిటేషన్)ఇంటింటి చెత్త సేకరణ , తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట మొదలగు కార్య క్రమాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా ప్రత్యామ్నాయంగా నోట్స్‌లో చూపిన విధంగా వాడటం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ, ఈ కార్యక్రమానికి అందరూ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మరియు విద్యా సంస్థల అధిపతులు, వ్యాపారులు, స్వచ్ఛంధ సంస్థలు,మేధావులు మరియు ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనదన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

లక్కిరెడ్డిపల్లి : మార్చి 14 ప్రభాతవార్త

పెద్ద మసీదులో ఇఫ్తార్ విందును స్వీకరిస్తున్న ఎస్సై

మండల కేంద్రంలోని పెద్ద మసీదులో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఎస్సై రవీంద్రబాబు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్రబాబు మసీదులో ప్రత్యేక కు ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులతో కలిసి ఇస్తా విందును స్వీకరించారు. అనంతరం ఎస్సై రవీంద్రబాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి మనం సేవ సమస్త 50 వేల అందచేత

లక్కిరెడ్డిపల్లి : మార్చి 14 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్ సమీపంలో ఉన్న గంగిశెట్టి రామాంజనేయులు మూడు సంవత్సరాల క్రితం రాయచోటి బైపాస్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. అయితే మరణించిన రామాంజనేయులు కొడుకు విద్యాభ్యాసానికి స్కూల్ ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న తన భార్య గంగిశెట్టి సుగుణమ్మకు శుక్రవారం మనం ఎస్.ఎస్.సి. 1983 సేవా సంస్థ ఫౌండర్ యోగాంజనేయ రెడ్డి తరపున సంస్థ సభ్యులు పద్మావతి , బత్తిన దేవానంద రెడ్డి , కాశీ విశ్వనాద రెడ్డి , పి.వెంకట్రామిరెడ్డి , ఎం.వెంకట్రామిరెడ్డి లు 50 వేల రూపాయల చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి సుగుణమ్మ మనం ఎస్.ఎస్.సి.1983 సేవా సంస్థ కు కృతజ్ఞతలు తెలపడంతో పాటు సంస్థకు ఎల్లవేళలా ఋణ పడి ఉంటామని తెలిపారు. అనంతరం మనం ఎస్.ఎస్.సి. 1983 సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో ఉన్నట్లు తమ దృష్టికి తెలిస్తే సంస్థ తరుపున తమ వంతు సహాయం చేస్తామన్నారు.

చెక్ ను అందచేస్తున్న మనం ఎస్.ఎస్.సి. 1983 సేవా సంస్థ సభ్యులు

ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ స్టాల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, మార్చి 14, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ స్టాల్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం దేవసేన తెలిపారు. వెలుగు కార్యాలయం ఎదుట కలికిరి మండలం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను ప్రారంభించి కొనసాగించారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు, ఆకు కూరలను తెచ్చి స్టాల్‌గా ఏర్పాటు చేశారు. ప్రతి గురువారం ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలంఓని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.రాధ ఎల్2 (ఎన్ఎఫ్), జి.శశిరేఖ (ఐసీఆర్‌పీ) ఎల్3, కె.కల్యాణ్ ఎల్3 (ఐసీఆర్‌పీ), ఎం.దీప్తి డిజిటల్ (సీడీ1), ఒ.యల్లారెడ్డి, పి.సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

కలికిరి, మార్చి 14, ప్రభాతవార్త:

మండలంలోని మేడికుర్తి పంచాయతీ సన్యాసివారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ తిరుపతి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట గ్రామస్థులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో తిరుపతి గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గ్రామస్థులు, యువకులు, మహిళలు దాతల సహకారంతో సుమారు రూ.10లక్షలు వెచ్చించి ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి తిరుపతి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభించారు. 12న గణపతి పూజ, వాస్తుపూజ, గోపూజ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. 13న గురువారం గణపతి పూజ, గోపూజ, పంచామృతాభిషేకం కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, అమ్మవారికి అభిషేకాలు, మహా కుంభాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు చేపట్టి విగ్రహ ప్రతిష్ట అత్యంత ఘనంగా జరిగింది.

సామాజిక తనిఖీపై బహిరంగ సభ

కలికిరి, మార్చి 14, ప్రభాతవార్త:

కలికిరి ఎమ్మార్సీ భవనం ఆవరణలో ఈనెల 15వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలపై బహిరంగ సభ జరుగుతుందని ఎంపీడీవో భానుమూర్తిరావు, ఏపీవో సుజాతలు తెలిపారు. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై గత 10 రోజులుగా సామాజిక తనిఖీ బృందం గ్రామంలో పర్యటించి ఉపాధి పనులు క్షుణ్ణంగా పరిశీలించి స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి వివరాలు చదివి వినిపించారు. 15వ తేదీన 14 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనుల గురించి బహిరంగ సభ నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ

దువ్వూరు, మార్చి 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో శని, ఆదివారం జరిగే శ్రీ జమాలయ్య ఉరుసు ఉత్సవాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. దర్గాకు వచ్చే ప్రజలు ఒక దారి గుండా వస్తూ మరో దారి గుండా పోయేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే పికెటింగ్ పాయింట్లు, ఎక్కడెక్కడ బందోబస్తు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కృష్ణంపల్లె ఉరుసు కు సంబంధించి సుమారు 100మంది పోలీసులు ఉండే విధంగా బందోబస్తు చర్యలు చేపట్టారు. బండలాగుడు పోటీలు తదితర కార్యక్రమాల వద్ద బందోబస్తు ఉంటుందన్నారు. ప్రజలు ప్రశాంతంగా వచ్చి దర్గాలో ప్రార్థనలు చేసి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శివశంకర్, ఎస్ఐ వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

నేడు రాయచోటికి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌చంద్ర రాక

రాజంపేట అర్బన్ మార్చి 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లాకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి వాడరేవు వినయ్ చంద్ అన్నమయ్య జిల్లాలో శనివారం పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి వాడరేవు వినయ్ చంద్, ఉదయం 9 గంటల నుండి పలు ప్రాంతాలలో పర్యటించనున్నారు. రాయచోటిలోని డైట్ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయం, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, కాటిమాయకుంట, తదితర ప్రాంతాలలో జరగనున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది. లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.

అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు.కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చుకోవడంతో పాడవకుండా ఉంటాయి. అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్లలో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముండి వేయాలి.

వర్షాకాలంలో వంటింట్లో !

వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు,ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.

ఆహార పదార్థాలు.. అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచు తుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు.

సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..

తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా..

ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడ డం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శనమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్ర దాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణం లోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మదురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..

వ్యాపారమంటే ఇష్టం !.... నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానికి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం.... సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కట్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగ దారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ

ఘనంగా జనసేన ఆవిర్భావ సంబరాలు

కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో జనసేన 12వ ఆవిర్భావ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల జనసేన అధ్యక్షులు ప్రదీప్‌సింగ్ మాట్లాడుతూ పిఠాపురంలో నేడు జరిగే జనసేన ఆవిర్భావ సభకు నిమ్మనపల్లె బస్టాండు ప్రాంతంలో బాణసంచా పేల్చుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పార్టీ అధ్యక్షులు రాజన్న, మండల పార్టీ అధ్యక్షులు రమణ, నిమ్మనపల్లె మాజీ సర్పంచ్ శ్రీరాములు భారీ సంఖ్యలో టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

నిమ్మనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

ఎంఈఓ పద్మావతి

మండలంలోని పాఠశాలలకు నేటినుంచి ఒంటిపూట బడులు ప్రారంభం అయినట్లు ఎంఈఓ 1 ఎంఆర్.పద్మావతి నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఏప్రిల్ 23వరకు ఈ సమయం కొనసాగుతాయన్నారు. విద్యార్థులకు ఉదయం 7.45నుంచి మద్యాహ్నం 12.30గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని, పదవ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం మద్యాహ్నం 1.15నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. మండలంలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

మహిళలు తమశాఖలో డిపాజిట్ చేసి అధికశాతం వడ్డీ పొందండి

నిమ్మనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త:

మహిళలు ఈనెల 31లోగా తమ శాఖలో డిపాజిట్ చేసి అధికశాతం వడ్డీ 8.30శాతం వడ్డీ పొందాలని మదనపల్లె జిల్లా సహకారశాఖ బ్రాంచ్ మేనేజర్ చంద్రకళ కోరారు. ఈనెల గురు, శుక్రవారాల్లో నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు, రెడ్డివారిపల్లె, బండ్లపై రాచవేటివారిపల్లె పంచాయితీల్లో డ్వాక్రా సభ్యులను, మహిళలనుకలిసి డిపాజిట్లు చేయాలని వివరించారు. తమబ్యాంకు శాఖలో కనీసం రూ.10వేలు నుంచి డిపాజిట్లు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పాముకాటుకు చౌడేపల్లిలో మృతి

నిమ్మనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

మండలంలోని వెంగంవారిపల్లె నివాసి పద్మనాభం(సిఆర్‌పి) సుభాషిణి(లెక్చరర్)ల ఏకైక కుమారుడు అమృతసాగర్(2) అనే అతను శుక్రవారం చౌడేపల్లిలో సుభాషిణి తల్లి పుట్టినిల్లు కావడంత గంగజాతర సందర్భంగా చౌడేపల్లికి వెళ్లారు. మృత్యువు పేరుతో పాము కాటు వేయడం జరిగింది. చౌడేపల్లి, పుంగనూరు ప్రభుత్వాసుపత్రిల్లో వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోవడంతో బాలుడు మృతి చెందాడు. మృతుడు ఏకైక కుమారుడు కావడంతో వెంగంవారిపల్లెలో విషాదచాయలు నెలకొన్నాయి. సుభాషిణి సోమల మండలం జూనియర్ కళాశాలలో లెక్చరర్ కాగా పద్మనాభం, సుభాషిణికి ప్రస్తుతం ముగ్గురు ఆడబిడ్డలు మాత్రమే మిగిలారు.

అంగళ్ళులో హోళీ సంబరాలు

కురబలకోట, మార్చి 14 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళులో శుక్రవారం హోళీ సంబరాలు జరిగాయి. బస్టాండు ప్రాంతంలోని రాజస్థాన్‌లకు చెందిన టీ దుకాణ దారులు, ప్యాన్సీస్టోర్స్, చిన్నారులు,యువకులు ఉత్సాహంగా రంగులు చల్లుకొంటూ కేరింతల నడుమ ఆటపాటలతో జరుపుకొన్నారు. బస్టాండు ప్రాంతమంతా రంగులతో హోళీ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రకాష్, రామసింగ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ గతిని మార్చిన విప్లవ యోదుడు కార్ల్‌మార్క్స్

పిటిఎం శివప్రసాద్

వర్ధంతిని నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

తలకిందలుగా ఉన్న తత్వశాస్త్రాన్ని నిటారుగా నిలిపి, సామాజిక, ఆర్థిక, రాజకీయ విప్లవాలకు బాటను ఏర్పరిచి, ప్రపంచ గతిని మార్చిన విప్లవ యోదుడు కార్ల్‌మార్క్స్‌ని పిటిఎం శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని బాస్ కార్యాలయంలో అధ్యక్షులు శివప్రసాద్ అద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా కార్లమార్క్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జర్మనీలోని ఓ మద్యతరగతి కుటుంబంలో జన్మంచిన మార్క్స్ రాజకీయ ఆర్థికశాస్త్రం హెగెలియన్ తత్వశాస్త్రం చదువుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమోహన్, కోశాధికారి, నీరుగట్టి రమణ, బాస్ నాయకులు మీసాల గంగులు, క్రాంతి ఎస్.లక్ష్మినారాయణ, గంగాదర్, నరసింహులు, ప్రశాంత్, శరత్, అభి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఒంటిపూట బడులు

రామసముద్రం మార్చి 14 ప్రభాతవార్త

విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు రామసముద్రం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలు వచ్చినట్లు విద్యా దికారి ఆంజనేయులు తెలిపారు. ఉదయం 7:45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నిర్వహించాలన్నారు. 10వ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మధ్యాహ్నం 1: 15 నుంచి 5 వరకు పాఠశాల తరగతులు నిర్వహించాలన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

సుండుపల్లి, మార్చి14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణములో శుక్రవారం మానవత సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి భారీగా 160 మంది వివిధ రకాల వ్యాది గ్రాస్తులు రావడం జరిగింది.తిరుపతి అమర్ హాస్పిటల్ నుండి డాక్టర్లు, ఎముకల డాక్టర్ మరియు జనరల్ పిజిషియన్ మరియు గుండె వైద్య నిపుణులు ఆయా సంబంధిత వ్యాది గ్రస్తులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల చైర్మెన్ మిన్నమరెడ్డి. గంగిరెడ్డి, టీచర్ రవీంద్ర నాథ రెడ్డీ, లిటిల్ ఫ్లవర్ కరస్పండెంట్ నాగేశ్వరావు,టీచర్ హరి కుమార్, నరసింహులు, మహబూబ్ భాషలు పాల్గొన్నారు.

దరఖాస్తు ఆహ్వానం

కలకడ మార్చి 14 ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మలంగ్ షావలి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మలంగ్ షావలి తెలిపారు. 2025 26 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ లో చేరే విద్యార్థులు 10వ తరగతి ప్రస్తుతం చదువుతూ పరీక్షలు రాసేవారు అర్హులని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రిజర్వేషన్లు ప్రాతిపదికన అడ్మిషన్లు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

మైదుకూరు, మార్చి 14, ప్రభాతవార్త:

మైదుకూరు మున్సిపాలిటీలోని కేశ లింగాయ పల్లె వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. సంఘటనలో వారి కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మైదుకూరులోని సీతారామాంజనేయ నగర్‌కు చెందిన పసుపులేటి చలమయ్య ఆయన భార్య లక్ష్మీదేవి కేశలింగాయపల్లె వద్ద ఆటో కోసం వేచి ఉండగా అదే సమయంలో పోరుమామిళ్ల వైపు నుంచి సిమెంటు లోడ్‌తో వస్తున్న లారీ వీరిపై నుంచి దూసుకెళ్లింది. సంఘటనలో చలమయ్య 55 ఆయన భార్య లక్ష్మీదేవి 50 అక్కడికక్కడే మృతి చెందారు. వారితో మాట్లాడుతున్న కుమారుడు వినోద్ కుమార్‌కు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన గురించి తెలియగానే అర్బన్ సీఐ హాసం సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

16న కడపలో మాజీ సైనికులు ర్యాలీ

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

మాజీ సైనికులు, సైనిక వితంతువుల సమస్యల పరిష్కారానికై ఈనెల 16న కడపలో మహార్యాలీ నిర్వహించనున్నట్లు మదనపల్లె మాజీ సైనికుల సంఘం డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన మాజీ సైనికులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల సమస్యలపై కడపలో ర్యాలీ నిర్వహించి ఉన్నతాధికారులకు సమస్యలను విన్నవించడం జరుగుతుందన్నారు. మాజీ సైనికులు ర్యాలీకి హాజరై సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. కడప, అన్నమయ్యజిల్లాలకు సంబందించి 5074మంది మాజీ సైనికులు, వితంతువులు ఉన్నారన్నారు. సమావేశానికి అందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు.

చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో హోళీ సంబరాలు

సంబరాలు జరుపుకొంటున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని దేవతానగర్‌లో ఉన్న చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో శుక్రవారం హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వృద్దులు, పిల్లలు, ముత్తూ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు రంగులు పూసుకొని కేరింతలు చేశారు. అభిమానులకు, శ్రేయోభిలాషులకు హోళీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపి.ఆనందన్, జనరల్ సెక్రటరీ కవితారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

విదార్థులకు పాల ఉత్పత్తులపై అవగాహన

అవగాహనలో పాల్గొన్న విద్యార్థులు

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

విద్యార్థులకు తిరుపతి శ్రీజ కంపెనీ, జైకా సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం పాల ఉత్పత్తులు, పాలు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిటిఎం చిల్లింగ్ సెంటర్‌లో ఫీపుల్‌ట్రీస్కూల్ మదనపల్లె విద్యార్థులు సందర్శించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అవగాహన అనంతరం పిల్లలకు క్యారీబ్యాగ్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీజ కంపెనీ నిర్వాహకులు పిఐబి అధికారి శంకర్, మనోజ్‌కుమార్‌రెడ్డి, ల్యాబ్ ఇన్‌చార్జ్ మంజునాథ్, అమితిరెడ్డి. కురబలకోట మేనేజర్ క్రిష్ణప్ప, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వెలుగు స్కూల్‌లో హోళీ సంబరాలు

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలల శుక్రవారం వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో హోళీ సంబరాలు వైభవంగా జరిగాయి. వెలుగు వృద్ధాశ్రమం నందు చిన్నారులు, వృద్దులు ఉత్సాహంగా రంగులు చల్లుకొంటూ కేరింతల నడుమ ఆటపాటలతో జరుపుకొన్నారు. వెలుగు ప్రాంగణమంతా రంగులతో హోళీ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఈసిమెంబర్ సుజాత, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీత, వార్డెన్ స్వీటి, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరేట్ వద్ద ఏఐటియుసి ధర్నా

స్టీల్‌ప్లాంటు కాపాడాలంటూ నినాదాలు

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :

విశాఖ స్టీల్‌ప్లాంటును కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని శుక్రవారం సబ్‌కలెక్టరేట్ వద్ద ఏఐటియుసి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నరసింహులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలంటూ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న విశాఖ స్టీలుప్లాంటు పట్ల కేంద్ర ప్రభుత్వంలో మార్పు లేదన్నారు. విశాఖ స్టీలుప్లాంటు పట్ల పెద్ద కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోకవర్గ కార్యదర్శి మురళి, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీమ్‌బాషా, నాయకులు సురేష్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, మాదవకుమార్, ముభారక్, తిరుమల, దేవా, మస్తాన్, నాగరాజు, ఇంద్రాణి, వృద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

చల్లా రాజన్న ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త

టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు ప్రతి పౌర్ణమి రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం స్థానిక టూటౌన్ బైపాస్‌లో వెలసిన చిన్నమ్మ పెద్దమ్మ తల్లి దేవాలయ సమీపంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి శనివారం పేదలకు అన్నదాన చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, జయచంద్రయాదవ్, నల్లం రవిశంకర్, డ్రైవర్ బాషా, నేలటూరి దస్తగిరి, సునీల్, గోపవరం సుబ్బరాయుడు, హరీష్, రవి పాల్గొన్నారు.

అటానమస్ గుర్తింపు అభినందనీయం

ప్రొద్దుటూరు మార్చి 14 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ గుర్తింపు పొందడం అభినందనీయమని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అటానమస్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అటానమస్ సాధించిన ఏకైక డిగ్రీ కళాశాల వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అని దీని ద్వారా విద్యార్థులు మంచి విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగ రక్షణ కూడా పొందేటందుకు మంచి అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు మారుతున్న కాలంతో వాళ్లకు అవసరమైనటువంటి కోర్సులను తీసుకురావడంలో భాగంగా ఈ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరి నారాయణ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఈ కళాశాల విద్యార్థుల అభివృద్ధి కొరకు చేస్తున్నటువంటి కృషికి ఈరోజు మా కళాశాల అటానమస్ కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల విజయంలో తోడున్నటువంటి ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ కు, ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారద భవాని మరియు హెచ్ ఓ డి లు విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ బృంద యూనిట్ సభ్యులు కూడా పాల్గొని కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

పేదలకు రంజాన్ తోఫా

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న న్యాయవాది

పీలేరు మార్చి 14 ప్రభాతవార్త :

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పీలేరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పి. షౌకత్ అలీ, రియల్టర్ ఇబ్రహీం సంయుక్తంగా పేద కార్మికులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక సదుం రోడ్డులోని న్యాయవాది కార్యాలయంలో తమ ప్రాంతంలో విధులు నిర్వహించే గ్రామ పంచాయతీ కార్మికులు, దోబీలు, క్షవర శాలల నిర్వహకులు, ఇతర పేదలకు నిత్యావసర సరుకులైన గోధుమపిండి, చక్కెర, కందిపప్పు, సేమియాలు, నూనె, తదితర వస్తువులు నింపిన కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమకున్నంతలో కొంత పేదలకు పంచాలని పవిత్ర రంజాన్ మాసం బోధించిన ధర్మమన్నారు. దాన్ని అనుసరించి తాము తమ వంతు సాయాన్ని అందిస్తుంటామని అన్నారు.

పీలేరులో ఘనంగా హోలీ సంబరాలు

పీలేరులో హోలీ సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

పీలేరు మార్చి 14 ప్రభాతవార్త :

హోలీ సంబరాలను పీలేరులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా పట్టణంలోని మార్వాడీ, బిహారీ, రాజస్థానీ, బెంగాలీ, అస్సామీ కార్మికులు ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ, నృత్యాలు చేస్తూ పట్టణంలో అలరించారు. ముందుగా శివపార్వతులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్న పెద్దా, ఆడమగ, పేదధనిక అనే తేడాలు లేకుండా ఒకరిపై ఇంకొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహలతో పట్టణంలోని రహదారుల వెంబడి తిరుగుతూ పండుగ సంబరాలు చేసుకున్నారు.

ఘనంగా హోలీ సంబరాలు

వాల్మీకిపురం మార్చి 14 ప్రభాతవార్త :

పట్టణంలోని శుక్రవారం హోలీపండుగను మార్వాడీలు, స్థానిక యువతీయువకులు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు ముఖ్యంగా మార్వాడీలు ఉదయం నుంచి కూడా రంగులు, రంగునీళ్లు చల్లుకుంటూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకున్నారు స్నేహపూరిత వాతవరణలో కులమతాలకు అతీతంగా హోలీపండుగను జరుపుకోవడం విశేషం ఈ కార్యక్రమంలో మార్వాడీలు శంకర్లాల్, మంగీలాల్, కేశవరామ్, సుఖదేవ్, కిసన్, ఆసారాం, స్థానిక యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

హోలీ సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే

యర్రగుంట్ల మార్చి 14 ప్రభాతవార్త

చిలమకూరు గ్రామంలో ఉన్న నరేష్‌కుమార్‌కు సంబంధించిన నాగేంద్ర చికెన్ సెంటర్లో గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. చికెన్ సెంటర్లో సుమారు 100 కోళ్లు కాలిపోయినవి, అంతేకాకుండా షాపు మొత్తం దగ్ధమైంది. సుమారు 3 లక్షలకు పైగా నష్టపరిహారం జరిగిందని బాధితులు వాపోయాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సంఘటన చేరుకొని బాధితుడికి 10000 నష్టపరిహారం అందించారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చికెన్ సెంటర్‌కు నిప్పు పెట్టడం జరిగిందన్నారు. బాధితుడు నరేష్ కుమార్‌కు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై కక్షయ సాదింపు ధోరణితో పాల్పడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

రాజంపేట అర్బన్ మార్చి 14 ప్రభాతవార్త

స్థానిక ఫ్యూచర్ మైండ్స్ స్కూల్‌లో కరస్పాండెంట్ నందకిషోర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర, చిన్న పిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాజంపేటలోని అరవింద్ నేత్ర హాస్పిటల్ డాక్టర్ అరవింద్, చిన్న పిల్లల డాక్టర్ లలితా దేవి ఆద్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వైద్య శిబిరానికి దాదాపు 450 మంది విద్యార్థులకు, 150 మంది తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు సలహాలు అందించారు. ముగింపు సమావేశంలో డాక్టర్స్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఈ శిబిరంలో ఎక్కువ మంది పాల్గొనడం సంతోషమని ముఖ్యంగా పెద్దలకు వయసు రీత్యా కంటి చూపు తగ్గడం సహజమని అన్నారు. కానీ ఇక్కడ విద్యార్థులను 450 మందిని పరీక్షిస్తే దాదాపు 30 నుంచి 40 మంది కంటి చూపులో లోపం తెలిసిందని ఇది కేవలం చిన్నతనం నుంచే మొబైల్ ఫోన్ అలవాటు కావడం వలన, ఆహారపు అలవాట్లతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిని తగ్గించడానికి క్యారమ్ బోర్డ్, చెస్‌గేమ్, చైనీస్‌చక్కర్, ఫజిల్స్ మొదలగు మైండ్ గేమ్స్ మీద శ్రద్ధ పెట్టే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. కంటి చూపుతో ఇబ్బంది పడుతున్నా 20 మంది విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాజంపేట శాఖ వారు ఉచితముగా కంటి అద్దాలు ఏప్రిల్ 5వ తేదీన అందిస్తున్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ ప్రతినిధి గంగనపల్లి వెంకట రమణ తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్లను ఘనంగా సన్మానించారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గాలివీడు, మార్చి 14(ప్రభాతవార్త):

ఈ నెల 17వ తేదీ సోమవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి 1 చక్రేనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండల కేంద్రంలో 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 540 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 210 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, చీఫ్ సూపరింటెండెంట్ బి.సుబ్బరాయుడు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా మనోహర్, అలాగే జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా చీఫ్ సూపరింటెండెంట్‌గా బి.దుర్గేశ్వర్‌రాజు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా బి.రామాంజనేయులు, జడ్పీ ఉర్దూ హైస్కూల్‌లో 130 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా చీఫ్ సూపరింటెండెంట్‌గా పి.చిన్నరెడ్డప్ప, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా జాఫరుద్దీన్ విధులు నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా 144 సెక్షన్ అమలుతో పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

రాయచోటి అర్బన్ సిఐగా బాధ్యతలు స్వీకరణ

రాయచోటి మార్చి 14 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ నూతన సీఐగా బి. వెంకటాచలపతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. రాయచోటి పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. జూదం, మట్కా, గంజాయి, డ్రగ్స్, సారా తయారీ, విక్రయాలపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

21న మెగా జాబ్ మేళ

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మార్చి 14 ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయులుగా మా కర్తవ్యం

పీలేరు మార్చి 14 ప్రభాతవార్త:

తమ పాఠశాలలో చదివే విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయులుగా మా కర్తవ్యం అని ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం తెలిపారు. శుక్రవారం పీలేరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు, వార్షికోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 60 వసంతాలు పూర్తి చేసుకున్న జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల 1964లో ప్రారంభించారన్నారు. ఈ విద్యాసంస్థలో ఉపాధ్యాయులు విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తోందని చెప్పారు. పాఠశాల ప్రప్రథమ ప్రధానోపాధ్యాయినిగా పనిచేసిన ఆర్. పద్మావతమ్మ 23 ఏళ్ళ పాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, తాను ఉద్యోగ విరమణ పొందినప్పటికీ, ప్రతి ప్రతి సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానం మార్కులు సాధించిన విద్యార్థినికి బంగారు పతకంతో సత్కరించే సాంప్రదాయానికి తెర తీసి విద్యాసంస్థ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలియజేశారు. 2023,24 విద్యా సంవత్సరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వేపుల బైలు పంచాయతీ, గాజుల వారిపల్లెకు చెందిన కావలి సౌందర్య, రామ్మోహన్ దంపతుల కుమార్తె కావలి చైత్రకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం, ఉపాధ్యాయులు బంగారు పతకం ప్రధానం చేశారు. తమ కుమార్తె ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ బంగారు పతకం ప్రకటించిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుని ఆర్. పద్మావతమ్మకు, ప్రస్తుత హెచ్ఎం ఫౌజియా బేగం, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల బోధనా సిబ్బంది మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం తమ బాధ్యతని, కావలి చైత్ర లాంటి మరెందరో ఉత్తమ విద్యార్థుల భవిష్యత్తును సాధించాలనే ఆశయంతో పాఠశాల విద్యను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం, సీనియర్ ఉపాధ్యాయినులు వై. విజయ కుమారి, జానం సుజాత, ఇతర ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కావలి చైత్రకు బంగారు పతకం ప్రధానం చేస్తున్న హెచ్ఎం

ఏపీలో క్రీడారంగానికి పూర్వ వైభవం

రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ విలేజీల స్థాపనకు ప్రభుత్వం కసరత్తు

క్రీడాకారుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి... క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

పోటీలు కావజరైన వివిధ జిల్లాల బాలుర బాలికల జట్టుల క్రీడాకారులు

పులివెందుల, మార్చి 14 , ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగానికి పూర్వవైభవం చేకూరు తుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్ నందు కడపజిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 34వ సబ్ జూనియర్ బాలుర మరియు బాలికల కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇండోర్ స్టేడియంలు, అవుట్ డోర్ స్టేడియంల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి 90శాతం పనులు పూర్తి చేసిందన్నారు. ముఖ్యంగా విద్యాశాఖామంత్రి లోకేష్ స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని, వారికి కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వారి కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీలను అమలు చేస్తుందన్నారు. విజయంతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడా జట్లు పాల్గొని జెండాలు పట్టుకుని మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి వచ్చిన టీములోని క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ప్రోత్సహించి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేదాంత హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

కడప మార్చి 14 ప్రభాతవార్త :

నగరంలోని ఐటిఐ సమీపంలో వేదాంత హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ దినేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీ మాధుర్య, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ శివ శంకర్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిని వైద్యులతో పాటు, వారి తల్లిదండ్రులు, బంధువులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనరల్ మెడిసిన్ సీనియర్ వైద్యులు డాక్టర్ పి.మురళీ మాధవ్ సహాయ సహకారాలతో జిల్లాలోనే అతిపెద్ద విశాలమైన వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు ఇప్పుడు మన వేదాంత హాస్పిటల్స్ లో అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అత్యాధునిక క్యాథ్ లాబ్, బ్రెయిన్, స్పైయిన్ కి హోల్ ఆపరేషన్లు, అత్యాధునిక లేజర్ తో కిడ్నీలో రాళ్లు కరిగించుట, అడ్వాన్స్డ్ క్రిటికల్ కేర్ విభాగం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అపార అనుభవం గల డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రత్యేక వైద్య సౌకర్యాలు న్యూరో సర్జరీ, కార్డియాలజీ, కిడ్నీ మూత్ర సంబంధిత వ్యాధులు, లాప్రోస్కోపిక్, జనరల్ మెడిసిన్ ఇన్సెంటివ్ కేర్ స్పెషాలిటీ, షుగర్, గుండె శస్త్ర చికిత్స, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ ఇక్కడే చదివి, ఇక్కడే సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలను అందుబాటులోనికి తేవడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడకుండా స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి తేవడం హర్షనీయమన్నారు. ప్రజలకు ప్రయాణపు, వైద్య ఖర్చులు తిండి ఖర్చులు పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. నిపుణులైన డాక్టర్లు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉండడం ప్రజలకు వరం అన్నారు. పేద ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, వై.యస్. మనోహర్ రెడ్డి, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, ఆత్మీయు లు పాల్గొన్నారు.

ముక్కంటేశ్వరుని తిరుణాళ్ళు రాథోత్సవానికి భక్తులు ప్రజలు తరలిరాండి

రామసముద్రం మార్చి14 ప్రభాతవార్త

మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో శనివారం ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీముక్కంటేశ్వరస్వామి ఉత్సవాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని గ్రామపెద్దలు అన్నారు, ఉత్సవాలు ప్రతిఇంటిలోను బంధువులసందడి నెలకొని ఉన్నది , ప్రతి ఇంటి ముందర రంగు రంగుల ముగ్గులు, పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు, గ్రామం లోని ఆలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణ మహా అద్భుతంగా తీర్చిదిద్దారు,రాత్రి స్వామి వారికి కళ్యానోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి తిరునాళ్ల ఉత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు,ఈ తిరణాలుతిలకించడానికి మండలంలోని భక్తులుకాక తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు, శనివారం తిరునాలలో ప్రత్యేక ఆకర్షణ గారడిబొమ్మలు, తోలుబొమ్మలాటలు, చెక్కభజనలు, కోలాటాలు, బాజాబ్నుజ త్రీలు నడుమ స్వామివారి తిరుణాలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు గ్రామ సభ్యులు తెలిపారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జి. రవికుమార్ పోలీస్ సిబ్బందిబందోబస్తూ నిర్వహించారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో గౌరపౌర్ణమి పర్వదినం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త :

స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం ఇస్కాన్ ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో గౌర పౌర్ణమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసిన బలరామకృష్ణుల ఉత్సవ మూర్తులకు, విగ్రహాలకు ప్రత్యేక పూజలు, పుష్పార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకను వీక్షించి స్త్రీ పురుషులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో అన్న ప్రసాదం స్వీకరించారు.

తిరుణాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

బద్వేలు రూరల్ ,మార్చి 14, ప్రభాతవార్త

బి కోడూరు మండలం మున్నెల్లి గ్రామంలో శుక్రవారం మరియు శనివారం జరిగే అంకాలమ్మ తిరుణాలకు సంబంధించి బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణ్ ఆద్వర్యంలో ఎస్ ఐ అట్లూరు రామకృష్ణ బి. కోడూరు రాజు మరియు పోలీస్ సిబ్బంది తోటి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది. తిరుణాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అలాగే వాహనాల పార్కింగ్ సంబంధించి పర్యవేక్షించడమైనది.

పశువైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి

రాయచోటి మార్చి 14 ప్రభాత వార్త

ఎంబిబిఎస్ విద్యార్థులతో సమానంగా పశు వైద్య విద్యార్థులకు గౌరవ వేతనం చెల్లించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దీక్షలు విరమింప చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి రాయచోటిలో పిడియస్‌యు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పశు వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి విద్యార్థినీలు అందరూ గత 40 రోజుల నుంచి నిరాహార దీక్ష వారి యొక్క కళాశాలల్లో చేపడుతున్నారు. రాష్ట్రంలో నాలుగు కళాశాలలో ఉన్నాయి అవి కడప జిల్లా ప్రొద్దుటూరు, కృష్ణాజిల్లా గన్నవరం, తిరుపతి, మరియు విజయనగరంలో గరివిడి నందు కళాశాలలో ఉన్నాయి. ఒక్కొక్క కళాశాలలో 400 పై చిలుకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థులకు ప్రతినెల గౌరవ వేతనం 2013 వరకు 5000 ఇచ్చేవారు. 2013 సంవత్సరంలో 5000 గౌరవ వేతనం సరిపోవట్లేదని విద్యార్థులు అందరూ ఐక్యంగా పోరాటం కొనసాగిస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 7000 ఇస్తామని హామీ ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా 7000 తోనే కొనసాగిస్తున్నారు కానీ మిగతాఎంబిబిఎస్,ఆయుష్,బిడి ఎస్ వారికి మాత్రం 25,000 గౌరవ వేతనం ఇస్తున్నారు. వైద్య వృత్తి చేస్తున్న వారిలో అసమానతలు చూపకుండా సమానంగా చూసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా నాయకులు రవీంద్ర,మహేష్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్కదేవతలు ఊరేగింపు

అక్కదేవతలను ఊరేగిస్తున్న దృశ్యం

వాల్మీకిపురం, మార్చి 14 ప్రభాతవార్త ;

పట్టణశివారు ప్రాంతంలోని అక్కదేవతల కొండపై అక్కదేవతల జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని పూజారి వెంకటరాజు ఇంటి నుంచి పుష్పపల్లకితో పాటు మట్టి గుర్రాలను పూజించి మంగళ వాయిద్యాల నడుమ యువకులు భక్తిశ్రద్ధలతో నెత్తిపై గుర్రాలను మోస్తూ వాల్మీకిపురంలోని నాలుగమాడ వీధుల్లో ఊరేగించారు అనంతరం గొందిగుంటలోని అక్కదేవతల ఆలయం వద్దకు తీసుకెళ్లి ఈ ప్రాంతంలో అక్కదేవతలను ప్రతిష్టింపజేసి విశేషపూజలు చేశారు తదుపరి అక్కదేవతల పచ్చ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకిపురం తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలివెళ్లి అక్క దేవతల కొండపై కొలువైన అక్క దేవతల ఆలయంలో అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు సుజాత, భక్తులు పనికుమార్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలో రాణించిన విద్యార్థినిలు

గెలుపొందిన విద్యార్థులకు బహుమతి

వాల్మీకిపురం మార్చి 14, ప్రభాతవార్త:

విజయవాడలో మార్చి 13న నిర్వహించిన జూశిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీలో భాగంగా వాల్మీకిపురం మండలం చింతపర్తి మోడల్ ప్రైమరీ స్కూల్ నుంచి విజయవాడలో జరిగిన పరీక్షలలో ఉత్తీరనులయ్యి రాష్ట్ర స్థాయి పోటీలో రాణించారు. 4వ తరగతికి చెందిన గెడి నిహారిక 3వ స్థానంలోనూ మరియు 3వ తరగతికి చెందిన ఎస్. హర్షిణి 4వ స్థానంలోనూ గెలుపొందారు. ఇద్దరు విద్యార్థినులకు ఉపాధ్యాయ బృందం శ్రీమతి వనజ, శ్రీమతి అనురాధ, శ్రీమతి సుమలత, యల్లప్ప, మల్లికార్జున్, ప్రధానోపాధ్యాయులు నాగరాజ మరియు ఇందుకు కారణమైన ఇంగ్లీష్ టీచర్ శశికళ రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విద్యార్థినులకు అభినందనలు తెలియజేసారు.

ఓబులేసుకొన నరసింహ స్వామి ఉత్సవాలు

ఒంటిమిట్ట మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని పెన్న పేరూరు సమీపంలో ఉన్న ఓబులేసు కోన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి వేకువ జామనే నరసింహ స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

అలరించిన బండలాగుడు పోటీలు

ఓబులేసు కోన నరసింహ స్వామి ఉత్సవంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం బండలాగుడు పోటీలను నిర్వహించారు రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు చెమ్మర్తి జగన్మోహన్‌రాజు ప్రారంభించారు ఈ పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులను అందజేశారు ఈ పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారికి 70000 రెండవ బహుమతి సాధించిన వారికి 50 వేలు మూడవ బహుమతి సాధించిన వారికి 30 వేలు మిగిలిన రెండు జతల ఎద్దుల యజమానులకు 12,500 చొప్పున బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు మండల పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.వి.రమణ మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాందిని బండ్లను ప్రారంభించిన మంత్రి

చిన్నమండెం, మార్చి 14, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లిలో మల్లూరు అమ్మ జాతరను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన చాందిని బండ్లను గురువారం రాత్రి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వండాడి, మల్లూరు, చాకిబండ గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు చాందిని బండ్లను అత్యంత శోభాయమానంగా అలంకరించడం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. సాంప్రదాయపద్ధంగా ప్రతి ఏడాది చాందిని బండ్లను ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. మల్లురమ్మ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మల్లురమ్మ తిరుణాల కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, మార్చి 14 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజాసేవకే అంకితమై ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రజలు పలు సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు, మంత్రుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో సమస్యల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

గాలివీడు, మార్చి 14(ప్రభాతవార్త):

రోడ్డుపై ఆటోలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలను ఆటోడ్రైవర్లు, యజమానులు పాటించాలని ఎస్ఐ రామకృష్ణ సూచించారు. మండల కేంద్రంలోని పశువుల సంత ఆవరణంలో ఆటోడ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. దేశంలో నిమిషాల వ్యవధిలో వందల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని తెలిపారు. ఆటోడ్రైవర్లందరికీ యూనిఫామ్ తప్పకుండా ఉండాలని, అలాగే డ్రైవర్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఎక్కువ మంది ప్రయాణీకులతో ప్రయాణం చేయరాదన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయరాదన్నారు. రోడ్డు బాగా లేని స్థలాల్లో నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. ప్రయాణీకుల రక్షణకు మొదటి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో మిట్స్ విద్యార్థులు ప్రతిభ

కురబలకోట, మార్చి 14 ప్రభాతవార్త :

బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జాతీయస్థాయి సాంకేతిక సింపోజియమ్‌లో మిట్స్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటాసైన్స్ మూడవ సంవత్సరం చదువుతున్న గౌతమి, నీలవేణి, మనోజ్‌కుమార్, సయ్యద్ నౌషాదులు ప్రాజెక్టు ఎక్సపో పోటీల్లో ప్రతిభ కనపరచడంతో బహుమతులు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. వైఎస్ఆర్ కడపలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన ఈ జాతీయస్థాయి విద్యార్థులు సాంకేతిక సింపోజియం 2కె.25లో మిట్స్ విద్యార్థులు అంత్యంత ప్రదర్శన కనపరిచారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినా దేండ్ల, ప్రిన్సిపాల్ విభాగాధిపతి డాక్టర్ కుసుమలు అభినందించారు.

ఉత్సాహంగా హోలీ సంబరాలు

గాలివీడు, మార్చి 14(ప్రభాతవార్త):

మండలంలో శుక్రవారం హోలీ పర్వదినం సందర్భంగా సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని పక్కీరారెడ్డిగారిపల్లె రామాలయం వద్ద మహిళలు, యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరురంగులు చల్లుకుని కేరింతలు కొడుతూ రంగుల్లో మునిగితేలారు. అంతేకాక సంప్రదాయ నృత్యాలతో చిన్నారులు సందడి చేశారు. వయోబేధం లేకుండా చిన్నా పెద్దలు అంతా ఆడిపాడి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చివరిగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహవంతంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.